# M.A.L.D. GOVT. DEGREE & PG COLLEGE,

## GADWAL – 509125,

Jogulamba Gadwal Dist., Telangana State

NAAC Re-accredited with "B++" Grade, Affiliated to Palamuru Universityy

# మన ఊరు-మన చరిత్ర

MY VILLAGE : మల్దకల్ MANDAL : మల్దకల్ DISTRICT : జోగులాంబ గద్వాల్

## STUDENT STUDY PROJECT 2022-23

**SUBMITTED**

**TO**

**TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD**

&

**COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD**

SUBMITTED BY:

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1. | B. Jagadeesh Naidu | 2053203317 | BA (HEP) III rd |
| | | | |
| | | | |
| | | | |
| | | | |

SUPERVISOR : Bpuma 14/2/23

Sri. J. Bikya Naik : [signature]

(College Coordinator)

Sri. M H Nagabhushanam : [signature]

( Dist Coordinator)

Principal

Dr.D. Sreepathi Naidu, M.A, B.Ed, Ph.D.,

PRINCIPAL
M.A.L.D. Govt. Arts & Science College
GADWAL - 509 125

# మన ఊరు మన చరిత్ర

గ్రామము: మక్కువ

మండలం: మక్కువ

జిల్లా: పార్వతీపురంమన్యం

పేరు: బి. జగదీష్ నాయుడు

గ్రూప్: B.A [HEP] 3rd YEAR.

హాల్ టికెట్ నంబర్: 2053203317.

మొబైల్ నంబర్: 9346315668







# ॥ శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ॥

## { శ్రీ ఆదిశిలా క్షేత్ర చరితామృతము }

జోగులాంబ గద్వాల జిల్లా తాలూకా మొదలకల్లు మండల కేంద్రము గద్వాల-అయిజ రహదారి మార్గములో "శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము" ఉన్నది. ఇది కృష్ణా తుంగభద్ర నది మధ్యభాగమున ఉన్నది. బ్రహ్మాండ పురాణములో "ఆదిశిల క్షేత్ర మహాత్మ్యము" అనువాదంలో నాలుగు అధ్యాయములలో వర్ణించబడినది. దీనినే "గిరిశాచలము" అని కూడా పేరు. కన్నడ భాషలో "మొదలు" అనగా "ఆది" యని, "కల్లు" అనగా "రాయి" అని అర్థము. ఆ విధముగా మొదలుకల్లు ఇప్పుడు మల్దకల్ గా వాడుకలో మారినది. ఇది బ్రహ్మాండ సృష్టిలో బ్రహ్మదేవుడు మొదలు ఏక శిలను సృష్టించి దానికి ఆదిశిలయను పేరిడెను. మహాదేవుడు అయిన పరమేశ్వరుడు ఇచ్చటనే భగవంతుని గూర్చి కఠినముగా తపము ఆచరించి భగవంతుని సాక్షాత్కారము పొందెను. ఈశ్వరుడు కృతయుగములో భగవంతుని దశావతారములను ఘనముగా స్తుతించెను. స్తుతికి మెచ్చి భగవంతుడు ఆ ఆదిశిలకు గిరిశాచలమని పేరిడి ప్రసిద్ధిచెందెను. తాను ఆ శిలలో స్వయం భువుగా శ్రీనివాస రూపమున వెలయునట్లుగ వరమిచ్చెను. ఆ ప్రకారముగా శ్రీ శ్రీనివాసుడు, లక్ష్మీదేవి, వైకుంఠవాసి అనంతశయన మూర్తి శ్రీ నారాయణస్వామి,

అంజనేయుడు, ఒకా శిలయందు ఉద్భవించినారు. క్షేత్రయాత్ర యగు
పరమేశ్వరుడు ఇచ్చట సపరివారముగా వెలసియున్నాడు. ఇచట
స్వామి పుష్కరిణి, రామ తీర్థము, విజయ తీర్థము మొదలగునవి
ఉన్నవి. ఇచ్చట బ్రహ్మాది దేవతలు వృక్షరూపముగ, ఋషిపత్నులు
రూపమున నివసించుచున్నారు. భగవంతుని ద్వారా తత్త్వజ్ఞానమును
తెలిసికొనుచు శ్రీనివాసుని సేవించుచున్నారు.

భూలోకంలో భూ వైకుంఠములు మూడు

1(శ్వేతద్వీపము, గిరినాచలము) మొదలకల్లు 2(అనంతాసనము,
గోపాలచలము) తిరుపతి 3.(వైకుంఠము గరుడాచలము), శేషాచలము
ఇచ్చట వెలసిన శ్రీ వెంకటేశ్వరుడు అనిరుద్ధ రూపముతో అదే
చతుర్భుజములతో శంఖ చక్రములతో రెండు, ఒక హస్తము కటి
ప్రదేశమునందు, యింకొక హస్తము పాదములను చూపుతూ
ఉన్నది. అంటే సంసారము అనెడి భవసాగరము నడుమువరకే
ఉంటుందను. అదేవిధముగా పాదము చూపుతు ఉన్న
హస్తము, నాపాదసేవ చేయువారికి మోక్షం అని అర్థము.
భగవంతుడు యిక్కడ ద్వాపరయుగాంతమున కలియుగ
ప్రవేశయందు ఉద్భవించినాడు. గిరినాచల క్షేత్ర మహాత్మ్యం.
కపిల మహర్షి, ద్వారా నారద మహర్షి విని అదే దానిని
చిత్రవిభూషణుడు అనే రాజుకు చెప్పెను. మొదటి అధ్యాయములో
నారదుడు అన్ని లోకములను చూసి భూలోకము లోని
ఆదిశిలా క్షేత్రమునకు వెళ్ళుచూ మార్గమధ్యమున

యాగములు నిర్వహించుచున్న చిత్రవిభూషణరాజు దగ్గరకు వెళ్ళెను. అప్పుడు రాజు నారదుని ప్రయాణమును ప్రశ్నించెను. నారదులవారు. నేను భూలోక వైకుంఠవాసుని క్షేత్రమగు గిరినాచలమునకు వెళ్ళుచున్నాను. అనగా శ్రీ మహాత్మ్యమును బ్రహ్మచే మొదలు సృష్టించబడిన శిలయందు ఉద్భవించిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వరుడు యెందువలన అనగా మహర్షుని తపస్సునకు మెచ్చి ఇచట వెలసెను గరుడాచలం, శేషాచలం, ఏవిధముగా వున్నదో అదే ప్రకారముగా కృష్ణ, తుంగ మధ్య ప్రదేశమునందు గిరినాచలమందు శ్రీనివాసుడు సమస్తదేవతలచే వెలసినాడు. ఇంతకు పూర్వము ఈ ప్రదేశము చిత్తచెట్ల సమూహముతో ఉండెడిది. మహర్షుడు దృఢమనస్సుతో ఈ ఆదిశిలయందు తలక్రిందులుగా తపస్సుచేసె. జలపానముచేసె సంవత్సరముల పర్యంతం, వాయుభక్షణముచేసి శ్రీ శ్రీవాసుని మెప్పించి ఆయన దయకు పాత్రుడైనాడు. రెండవ అధ్యాయములో లక్ష్మీపతిని పరమేశ్వరుడు దశావతారములను స్తుతించెను. మహాదేవుని స్తోత్రమునకు మెచ్చి, లక్ష్మీ పతి గిరినాచలమున వెలసి భక్తులకు సర్వ అభీష్టములను నెరవేర్చునట్లు వరమిచ్చెను.


) రెండు రూపు ఏ విధముగ రాగలదో. అది విధముగ
ప్రసన్న వైకుంఠవాసుల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వెంట తరలిరాగా,
వాయుపుత్రుడు భగవంతుని ఆజ్ఞానుసారముగా కలియుగమున
వసెను. నేనుకూడా నీవెంట పర్వతమునకు వచ్చెదనని అనగా
లియుగములో నీవు రావలసినవాడనని ఆజ్ఞ చేయగా
సములవెంటవచ్చెను. మూడవ అధ్యాయము శ్రీశ్రీవాసులు
క పాదమును వటవృక్షముపై ఇంకొక పాదమున భూమిపై
ంచి, పర్వతములో ప్రవేశించెను. నేటికిని ఆ వటవృక్షము
కలిగిన పాదములు వున్నవి.

మహాబల యుతములైన దిగ్గజములు
చ్చి, శిలారూపముతో ద్వారమున నిలచి స్వామిని
సేవించుచున్నవి. బలరాముడు ఈ క్షేత్రమును దర్శించి
తీర్థమున స్నానము చేసి నందువలన ఇక్కడ శ్రీ
రామతీర్థము వెలసినది. ఇది గుడికి ఉత్తర భాగమున
న్నది. ఈ స్థానమున స్వామి ప్రత్యక్షమై వున్నది.
నాల్గవ అధ్యాయములో చతుర్భుజుడైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర
స్వామి భక్తులను వెంబడించుకొని రాత్రి కాలమునందు
మృగయాసక్తుడై కిరాతరూపమున వేట వెడలుచుండెను.
ఇచట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి కత్తి, డాలు,

ు ఉన్నవి. పాట ముగించిన తర్వాత రమాదేవి
ించి వేదవాక్య వ్యాఖ్యానముకూడా చేయును. ఇది చాలా
ము సమస్త దేవతలు, ఈ వ్యాఖ్యానమును బహిర్భాగమందు
యుచెంత పశుపక్ష్యాది రూపములలో వినుచుందురు.
ర్యసారథి అయిన అరుణుడు ఉదయింపగా పక్షులరూపములగా
దేవతలు శ్రీ స్వామికి నమస్కరించి తమ స్థానములకు
దురు. ఈ గిరినాచల క్షేత్రమందు అణుమాత్రము పుణ్యము
ర మేరు పర్వత సమానము. ఇచ్చట ఒక బ్రాహ్మణునకు
దానము చేసిన లక్ష బ్రాహ్మణుల అన్నదానఫలము
గును. ఒక దీపము వెలిగించిన కాశీ ప్రయాగలో
దీపముల దానముచేసి వెలిగించిన ఫలితము లభించును.
సంవత్సరము మార్గశిర మాసమున స్వామివారి
త్సవములు జరుగును. మార్గశిర పౌర్ణమిరోజున మృగశిర
త్ర ప్రవేశమందు స్వామివారికి రథోత్సవము జరుగును.
చరిత్ర మహత్యమును వినిన చిత్రభూపాలరాజు ఈ
త్రమును దర్శించి స్వామి కృపకు పాత్రుడైనాడు. ఈ
త్రమునకు కొద్దిదూరములో దేవరగుట్ట ఉన్నది. అక్కడ
ంచన సరోవరము ఉన్నది. నీటికి ఒక గుండు క్రింద
ఉన్నది. అది యెన్నటికి యెండిపోదు.



ఆలయ వాల్మీకి పూజారులు



ఆలయ నైఋత్య రాజగోపురము

ఇచ్చుట శ్రీ శ్రీనివాసుని సేవించుటకు అనేక మహా పురుషులు అవతరించినారు. వారిలో శ్రీ ఉభయ వ్యాసతత్త్వజ్ఞ స్వాములవారు గ్రామియునందలి పట్వారి (కరణము) వారు కాలక్రమాంతరమున శ్రీ గద్వాల ప్రభువుచే అవమానింపబడి సంసారము నందును, జీవితము నందును విరక్తి చెంది శ్రీ చింతరేవుల అంజనేయస్వామి సన్నిధానమున కఠినమైన తపస్సుచేసి మెప్పించి చివరకు వరముద్వారా తత్త్వజ్ఞానమును పొందిరి. శ్రీ

తర్వాత శ్రీ చిప్పగిరి విజయదాసులను సద్బృందా దినములను, శ్రీ గురువులను, యంత్రోద్ధారక శ్రీ ఆంజనేయస్వామిని సేవించి అనుగ్రహమును పొందిరి మరల చింతరేవులకు వచ్చి శ్రీ ఆంజనేయస్వామిని సేవించసాగిరి. శ్రీ స్వామి ఆజ్ఞతో అదిశిల క్షేత్రమునకు వచ్చి క్షేత్రమూర్తి ఐయిన పరమ శివుని గూర్చి ఘోర తపస్సుచేసి వారి దర్శన భాగ్యమున భగవత్ అపరోక్షజ్ఞానము పొందిరి తర్వాత శ్రీనివాసుని సేవించుచు యాత్రికులకు అన్నదానంచేయుచు స్థిరముగా ఇచ్చటనే సత్రమును నివసించిరి. నేటికిని వారి వంశస్థులు ఇచటనే ఉన్నారు. శ్రీ వాయుదాసులవారు అనేక మహిమలను చూపినారు. అవిధముగా గిరిశాచల వాసుడైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి పాదములచెంత తన భక్తిచే కాశీ గంగను ప్రవహింపజేసినారు.

నిరంతరము స్వామిచెంత గంగవుండును, నేటికిని యిది
కానవచ్చుచున్నది. ఇది జరిగి సుమారు 120 సంవత్సరములైనది.
ఇది చాలా ముఖ్యమైనది. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి
భక్త వాత్సల్యమునకు యిది ఒక మచ్చుతునక. ఈ
స్థలమునకే గుడి వెనుక భాగమునందు శ్రీ దాసులవారు
పార్థివనామ సంవత్సరము వైశాఖ శుద్ధ అష్టమి రోజు
తమ పార్థివ శరీరమును వదలి, నేటికిని వారి మహిమలను
చూపించుచూ భక్తులను మనోభీష్టములను నెరవేర్చు
చున్నారు. ఇట్లు శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి మున్నగు
దేవతలు, శ్రీ శేషదాసులమఠం, అపరోక్ష జ్ఞానులకు పుట్టు
ప్రసిద్ధ అనేక పుణ్యక్షేత్రములు కలవు. ప్రతి సంవత్సరము
మార్గశిర శుద్ధ పంచమి మొదలు మార్గశిర బహుళ
విదియవరకు బ్రహ్మాండముగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి
బ్రహ్మోత్సవములు జరుగును. కర్ణాటక, మహారాష్ట్ర,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముల భక్తులు బ్రహ్మోత్సవమునందు
పాల్గొని స్వామిని సేవించుదురు.

## ముడుపు కట్టుట

ప్రతి సంవత్సరము జాతరకు ముడుపుకట్టే జాతర ఆ సమయమున అపర మొక్కలవారైన శ్రీ మొదలకల్ తిమ్మప్పకు కొలుచుచుండురు. ప్రతి సంవత్సరము స్వామికి బియ్యం, పప్పుధాన్యం ఇస్తారు. దానిద్వారా దేవుని సేవ తీరుస్తారు. జాతర సమయములో పౌర్ణమినాడు మొదలుకొని దాసంగము పెడతారు. క్రొత్తకుండ తెచ్చి ఆ కుండలో శుభ్రముగా అన్నము వండి కుండకు నామాలు వేసి పూలతో పూజించి భగవంతుని మనసారా ప్రార్థించి నైవేద్యం పెట్టి అన్నదానం చేస్తారు. గోవింద నామములతో మిగిలిన ఆ కుండను సంవత్సరము వరకు ఇంటిలో దేవుని సమానముగా పూజిస్తారు. ప్రతి శనివారం ధూప దీప నైవేద్యములతో సంవత్సరము వరకు పూజిస్తారు. ఇప్పుడు బ్రాహ్మణులు మరియు వాల్మీకులు పూజారులుగా ఉన్నారు. నేటికీ వాల్మీకులు పూజ చేయుచున్నారు. బ్రాహ్మణులు నిత్య నైవేద్యం అర్చనలు, అభిషేకములు చేస్తారు. దేవుని చేకి సేవను భక్తితో పూజరులు మోసే తమ భక్తి చాటుకుంటారు. ఇప్పుడు పడికె దగ్గరలో దేవుని పుట్టి ఉన్నది. దానిపై రాత్రియందు శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి వేటకు వెళ్ళుతాడని ప్రతీతి.

దాని పై భక్తులు వెళ్ళి చిన్న చిన్న రాళ్ళతో గుళ్ళు కట్టి పెడతారు. మరియు చెట్ల కొమ్మలకు ముడివేసి తమ మనోభీష్టము నెరవేరుటకు మొరిడిగా చెస్తారు గుళ్ళు చెస్తే శ్రీఘ్రముగా తమ కార్యములు అవుతుందని నమ్ముతారు. ప్రస్తుతము అలాగే జరుగుచున్నది. గృహ నిర్మాణమునకు వివాహాది శుభకార్యములకు ఈ సంకల్పము చెస్తారు. కోరికలు నెరవేరిన తక్షణము స్వామికి నైవేద్యం పెట్టి తమ భక్తిని తెలుపుతారు. ఇచ్చట చుట్టుప్రక్కల ఉన్నవారు అందరూ వివాహ సమయము యందు, గృహ కార్యములందు దేవుని ఉత్సవము చేయుస్తారు. ఇది చాలా ముఖ్యమైనది

# ఆలయములో జరుగు కైంకర్యములు

ప్రతి నిత్యము ఉదయం బ్రాహ్మణుల ద్వారా అభిషేకం, పంచామృతము, నైవేద్యము అర్చనలూ జరుగుతాయి. సాయంత్రము అర్చనలు మరియు రాత్రి పవ్వళి సేవా, మహా మంగళహారతి ప్రసాదము మున్నగునవి జరుగును. కార్తీకమాసమునందు కార్తీక దీపోత్సవము అశ్వియుజ మాసమునందు నవరాత్రుల ఉత్సవములు దసరా పండుగ బ్రహ్మాండమైన ఊరేగింపుతో స్వామి దేవరగట్టుకు వెళ్ళివచ్చి నెయి పూజ చేస్తారు. మార్గశిర శుద్ధ త్రయోదశి రాత్రి 11 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం బ్రహ్మాండముగా జరుగును. మరుసటిరోజు చతుర్దశి స్వామి పుష్కరిణిలో హంస వాహనముపై తెప్పోత్సవము జరుగును.

పౌర్ణమినాడు రథోత్సవము రాత్రి జరుగును. లక్షలాది జనులు ఇతర రాష్ట్రముల నుంచి వచ్చి తిలకింతురు. జాతర సమయమునందు ముడుపులు, బియ్యము, పప్పు దానంగం పెట్టుతారు మొక్కులు చెల్లిస్తారు. జాతర సమయమందు వాహనముల సేవ నూతనముగా ప్రారంభించబడినది. (అశ్వ, గజ, శేష, గరుడ, హనుమద్ వాహనములు)

ప్రతి మాసమందున పౌర్ణమి నాడు మరియు దశమి రోజు "దశమి కట్టుకు" వెడతారు. ముఖ్యముగా ప్రతి నిత్యముగా స్వామికి శమిపత్రముతో పూజచేసి ఆ పత్రమును మరియు ధూపంవేసిన అంగారమును భక్తులకు ఇస్తారు అదినే స్వామి ప్రసాదముగాభావించి భక్తులు తీసుకొని వెడతారు. ఇది చాల పవిత్రమైనది. భక్తుల కోరికామేరకు ప్రతి పౌర్ణమి రోజునను దేవుడి కళ్యాణోత్సవము జరుపబడును.

# శ్రీ శ్రీవారికి సేవచేసే వారి : వివరాలు

ఆలయానికి పూజారులు :- 9 మందిగా వుండి ఆదివారము నుండి ఆదివారము వరకు దేవాలయంలో ఉండి వారము వరకు స్వామికి పూజ ధూప, దీప, నైవేద్యం, చేసి భక్తులకు జమ్మిపత్రి "అంగారము" ఇస్తారు, హారతి భక్తులకు ఇచ్చుతూ అలంకరించి, స్వామిని సేవచేస్తూ ప్రతి నిత్యము గోవింద, లక్ష్మీరమణ, వైకుంఠవాస శేషాచలవాస, గోవింద నామాలతో దివిటితో చౌకీ సేవ, పల్లకీ సేవ, నూతన రథోత్సవసేవ చేస్తూ రాత్రి నిత్యసేవలయందు ఇవి సాష్టాంగ నమస్కారములు చేయుచు భగవంతుని మనసార ప్రార్థించుచు వచ్చే జన్మలోనైన మంచి జన్మ ఇవ్వు స్వామి అని భక్తితో ప్రార్థించెదరు.

కాటికాపరులు :— వీరు మాతులవారిని దేవాలయంలోపల పోషిస్తున్నా పనులు రాత్రి పగలు దేవాలయంలో ఉండి చాలా పనులు నిర్వహించెదరు. వీరికి నిరంతరం కూడా పని ఉంటుంది, వీరు ఎల్లప్పుడు కూడా విశ్రాంతి తీసుకోకుండా నిరంతరం పని చేస్తునే ఉంటారు.

## :— ముఖ్యముగా :—

మల్లకల్ గ్రామంలో గొప్ప గొప్ప విషయాలు ఉన్నాయి. అందులో మొదటిది, తిమ్మప్ప స్వామి గుడి గోపురం ఎత్తు కన్న ఎవరు కూడా వారి వారి ఇళ్ళను కట్టరు. ఎప్పుడు కూడా 1 అంతస్తి వారికి ఊరు మొత్తం కూడా ఉంటుంది.

మల్లకల్ లో నివసించే గ్రామస్తులు ఎవరు కూడా తిరుపతి దర్శనం కోసం వెళ్ళరు. అందుకు కారణం ఏమిటంటే మల్లకల్ లో ఉన్న వెంకటేశ్వర స్వామి, తిరుపతిలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఇద్దరు ఒకటే, ఇంకా చెప్పాలి అంటే తిరుపతిలో ఉన్న స్వామి కన్న ఇక్కడ ఉన్న వారికన్న ఎక్కువ అందుకే ఎవరు కూడా తిరుపతికి వెళ్ళరు. ఒక వేళ వెళ్ళినా చో వారికి చెడు కాలం మొదలవుతుంది అని మల్లకల్ గ్రామస్తులు నమ్ముతారు.

# దేవర గట్టు

మల్లకల్ గ్రామానికి చెందిన దేవర గట్టు కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. తిమ్మప్ప స్వామి దేవస్థానములకు దగ్గరలో ఉండేది ఈ దేవర గట్టు. గట్టులో శ్రీ ఆంజనేయ స్వామి వెలిసారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు కూడా నిర్వహిస్తారు. గట్టులో మహానంద సరోవరము ఉన్నది. నీటికి ఒక గుండు క్రింద జల ప్రవాహం అది మొన్నటికి ఎండిపోదు.

ఇక్కడ శ్రీ శ్రీవాసుని సేవించుటకు అనేక మహా పురుషులు అవతరించినారు. వారిలో శ్రీ అయిజ వ్యాసతత్త్వజ్ఞ స్వాములవారు, శ్రీ ఉత్తనూరు గోపాలదాసుల వారు, శ్రీ శేషదాసులు ప్రసిద్ధులు.

దేవర గట్టులో పూర్వం స్వయంగా శ్రీ కృష్ణుడు గోవులను మేపడానికి దేవర గట్టు వచ్చేవాడని అందరు నమ్ముతారు. నేటికి కూడా శ్రీ కృష్ణుడి పాద ముద్రలు అలాగే పిల్లనగోవి మొదలగు ఆనవాలు కూడా అక్కడ ఉన్నాయి. అంతే కాదు అప్పుడప్పుడు స్వయంగా ఆంజనేయ స్వామి రాత్రుల పూట గట్టులో సంచారిస్తాడని గ్రామస్తులు నమ్ముతారు.

# తిమ్మప్ప స్వామి జాతర

అంగరంగ వైభవంగ స్వామి వారి జాతర జరుగుతుంది భక్తులు స్వామి వారి దర్శనం కోసం లక్షలలో సంఖ్యలో వస్తుంటారు. ఊరు మొత్తం కూడా సంతోషంతో చుట్టాలతో, బంధువులతో కళకళలాడుతుంటుంది.

రంగుల రత్నాలు, బొరుగుల అంగడులు, అనేక వస్తువులకు సంబంధించిన అంగడులు ఉంటాయి. అలాగే జాతరలో ఎవరైన తప్పిపోయిన వారిని పోలీస్ వారు వారి వారి కుటుంబ సభ్యుల దగ్గరకు క్షేమంగా చేరుస్తారు. అలాగే జాతరలో ఎవరికైన గాయాలు ఐతే ప్రాథమిక చికిత్స కేంద్రం కూడా ఏర్పాటు చేస్తారు.

15 రోజుల దాకా కూడా జాతర చాలా గొప్పగా జరుగుతుంది. అందరూ కూడా కుటుంబ సమేతంగా వచ్చి జాతరా చేసుకుంటారు.

జాతరలో ప్రతి వస్తువు అందుబాటులో ఉంటుంది. కావున అందరు వారి వారికి కావాల్సిన వస్తువులను కొనుక్కొని పోతారు

# మల్లకల్ గ్రామం

మల్లికల్ లో ఉన్న ముఖ్యమైనవి కార్యాలయాలు, మల్లికల్ కూడా సంబంధించి, సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించుకోవడానికి గ్రామ పంచాయతీ ఉంది. అలాగా గవర్నమెంట్ హాస్పిటల్ ఉంది, ముఖ్యంగా మల్లికల్ మండలం కావడంతో మండలం కూడా ఉంది, ఫుట్ బాల్ మైదానం అలాగా చెరువు, అలాగా ముస్లిమ్స్ కు సంబంధి మసీదు కూడా ఉంది, కొన్ని సంవత్సరాల క్రింది సినిమా థియేటర్ కూడా ఉండేది. గ్రామంలో చాలా ఎక్కువ సంఖ్యలో దేవతాలు, దేవుళ్లు వెలసారు. రైతులకు సంబంధించి రైతు వేదికాలు కూడా ఉన్నాయి. అలగ రైతులకు సంబంధించి అవసరమైన వంట పని ముట్లు ఉన్నాయి. గ్రామంలో పోలీస్టేషన్ కూడా ఉంది. గ్రామంలో పోస్టాఫీస్ కూడా ఉంది. అలాగా స్కూల్స్, కాలేజీలు, ఉన్నాయి. పోలీస్టేషన్ సమీపంలో రెండు హాస్పిటల్స్ ఉన్నాయి.

అలాగా పెట్రోల్ బంకులు 3 ఉన్నాయి, అలగే ప్రతి పొతరలు బంప్ లాగుడు కార్యక్రమం కూడా నిర్వహిస్తారు.

మల్లికల్ చాలా వనరులను కలిగి ఉంది.

రైతులకు సబంధి. భూములు ఎక్కువ మొత్తంలో ఉంది.

వ్యవసాయమునకు అవసరమైనన్నటు వంటి నీరు రావడానికి కాలువలు ఉన్నాయి అనే

## ॥ దేవర చెరువు ॥

స్వామి వారి సమీపంలో చెరువు ఉంది. చెరువులో శివుడిని ప్రతిష్ఠ చేసారు. ఆ చెరువులో స్నానం చేస్తే ఎంతో పుణ్యం వస్తుంది అని అలాగే చేసిన పాపాలు అన్ని కూడా తొలగి పోతాయని అందరు కూడా నమ్ముతారు. చెరువు ప్రకార చింతల ముని స్వామి దేవ స్థానం ఉంది. స్వామి వారికి భక్తులు ఎప్పుడు కూడా పూజలు నిర్వహిస్తూనే ఉంటారు.

చింతమునీ రంగ స్వామి అని ప్రసిద్ధి పేరు ఉంది అందులోనే వాల్మీకి మహర్షి దేవాలయం కూడా ఉంది ప్రతి సంవత్సరం వాల్మీకి మహర్షికి సంబంధించి పండుగ ఎంతో గొప్పగా గ్రామస్తులు అందరు చేస్తారు.

మిల్లీకట్ కు సంబంధించిన ఒక డంపింగ్ యార్డ్ కూడా ఉంది. ప్రతి రోజు చెత్త బండి ఊరిలో వీధి వీధి తిరుగుతూ చెత్తను మొత్తం డంపింగ్ యార్డ్ వేస్తుంది. అలాగే ఊరు మొత్తం కూడా శుభ్రంగా ఉంటుంది.